చందా తగ్గించాము 3/-

Reg. No. M. 3152

# జమీన్ రైతు

"ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4 సంచిక 36 | నెల్లూరు 15-11-35 శుక్రవారము. | సం॥ చందా 3-0-0.

# ఇటలీ సేనల పరాజయములు

## క్రమము తప్పి వరుగిడుట.

నాలుగు టాంకులు, రెండు మరఫిరంగీ మోటారులు అబిసీనియనుల స్వాధీనమగుట.

ఆస్ట్రియా, జర్మని, దేశములు ఆంక్షలగురించి చర్యగైకొనుట.

(మా ప్రత్యేక విలేఖరి.)

ఇటలీసేనలు మకాలినగరమునకు కొన్నిఫర్లాంగులదూరమునకు వచ్చుసరికి అబిసీనియా సైనికులు నగర సంరక్షణ ప్రయత్నములు మానుకొని నగరముకడలి పోవుటచే యుద్ధముచేయ నవసరము లేకనే ఇటలీసేనలు మకాలినగరమును స్వాధీనపరచుకొనినవి. దక్షిణమున ఓడనునగరమున విగుల ప్రధానమగు గోరాహినగరమునుకూడ ఇటలీసేనలు స్వాధీనపరచుకొనినవి. ఒక్కదగాబరు నగరముపై వెయ్యిబాంబులను ఇటలీవిమానములు పడవైచినవి.

అబిసీనియనులు వదలిన ప్రదేశములను ఇటలీసేనలు స్వాధీన పరచుకొనుచున్నారు. అబిసీనియనులలో ఎదురుపడి పోరాడవలయునని ఇటలీసైనికులెంత త్వరితముగ ముందుకు నడచినను, అబిసీనియా సైనికులు అంతత్వరితముగ వెనుకతగ్గిపోవుచున్నారు. ఇటలీసైనికుల విజయమును గురించి గట్టిగ చెప్పుటకువీలులేదు. అబిసీనియనులు గొరిల్లా పద్ధతులను అనుసరించుచున్నారు. ఇటలీసేనలు అబిసీనియామధ్య ప్రదేశమునకు వచ్చినపిమ్మట వారిని ఎదిరించవలయునని అబిసీనియనుల వుద్దేశమైనటుల స్పష్టమగుచున్నది. మకాలికి దక్షిణమునఉన్న అంబలాజినగరమువద్ద లక్షమందికి అబిసీనియనులున్నట్లు వార్తలు తెలుపుచున్నవి.

* * *

ఆంక్షలను అమలునందుంచుటకు తీర్మానించుకొనిన రాజ్యములకన్నిటికిని ఇటలీప్రభుత్వమువారు తమ ఆక్షేపణలను తెలుపుచు సందేశముల పంపిరి. అందు క్రింది ఆక్షేపణలు తెలుపబడినవి.

సమితిచట్టమందు 16-వ ఆర్టికలునుసరించి చర్యతీసుకొన బడుటకిదియే మొదటిపర్యాయమనియు చైనా జపాను తగాదా సందర్భమునగాని గ్రాన్‌చాకో సమయమందుగాని సమితి వారీఆర్టికలు ననుసరించి చర్యతీసుకొనలేదనియు, కావున ఇటలీపట్లమాత్రము న్యాయముకాదనియు, న్యాయదృష్టితో వీక్షించినచో వివిధ రాజ్యములు ఇటలీపట్ల ఆంక్షలను అమలునందుంచుట కేవలము అన్యాయమనియు తెల్పెను.

* * *

అబిసీనియాకు వైద్యసహాయ మొనర్చుటకై బ్రిటను ప్రముఖులు 30 వేల పౌనుల విరాళములు కావలెనని ప్రకటనగావించిరనియు, ఇప్పటికి 20 వేల పౌనులు వసూలయినవనియు, యీనెల 15 తేదినాటికి అబిసీనియాకు వైద్యసహాయ దళము పంపబడుననియు కాంటర్బరి ఆర్చిబిషప్పుగారు చెప్పుచున్నారు.

* * *

విదేశీయులపట్ల ద్వేషమును పురిగొల్పు ఉపన్యాసములు జరుపుట, పత్రికలందు వ్యాసములు ప్రకటించుట అంతమొందవలయునని ఇటలీప్రభుత్వమువారు వుత్తర్వునొసగిరని తెలియుచున్నది.

* * *

అబిసీనియా సైనికుల క్రమశిక్షణ, దేశభక్తి పట్టుదల ఎంతమాత్రము తగ్గలేదనియు, అబిసీనియా సేనలకు ఆహారపదార్థములు కొదవలేకున్నవనియు, టైగ్రిరాష్ట్రపుప్రజలు ఇటలీసేనలను, రాస్‌గగ్సాగారి పరిపాలనమును ఎన్నటికిని సహింపజాలరనియు వార్తలు వచ్చుచున్నవి.

* * *

గోరాహినగరము ఇటలీ స్వాధీనమయ్యెను. అబిసీనియనులు ఇటలీయను సోమలిలాండును ప్రవేశించి, గోరాహిప్రాంత్యమునఉన్న ఇటలీసేనలను వెనుకనుండి ఎదురించుటకు ప్రయత్నించుచున్నారు.

* * *

లండనునుండి ఆంగ్లో ఇరేనియన్ కంపెనీ వారు విమానములకుపకరించు పెట్రోలును ఇటలీకింకను ఎగుమతిచేయుచున్నారు. ఈకంపెనీలో బ్రిటిషుప్రభుత్వమువారికి గొప్ప భాగములేదు. ఆనేకయితరప్రయివేటు కంపెనీలు ఎగుమతులను నిరాకరించినపుడు ప్రభుత్వమువారు భాగముకలిగినటువంటి కంపెనీ యెగుమతిచేయుట కూడ ఆశ్చర్యముగనున్నది. ఎగుమతులను స్టార్ హోపుగారు సమర్థించుచున్నారు. ఇటలీకి ఇతరదేశాలు సప్లయిచేయడానికి సిద్ధంగావుండేటప్పుడు ఇంగ్లండు భీష్మించుకొనడంవల్ల లాభము లేదనియు, ప్రభుత్వపెత్తనం కలిగిన ఆంగ్లో పర్షియన్ ఆయిల్ కంపెనీవారు ఇటలీకి ఎగుమతులను చేయుచున్నారనియు చెప్పుచున్నాడు. ఆవగుమతులను నిలిపివేసినయెడల వ్యాపారమంతయు అమెరికా వశమగునేమోయని బ్రిటిషువారి భయము గనున్నది.

* * *

అన్నిప్రాంత్యములందును ఇటలీ హక్కులను సంరక్షించుటకు తగిన సమరసన్నాహము తమకుకలదని ముసులోని చాటుచున్నాడు. ఇప్పుడు యితరరాజ్యముల దృష్టికిగోచరించుచున్న ఇటలీ సైన్యములు మొత్తం సైన్యబలములో కొంత భాగముమాత్రమేననుచున్నాడు.

* * *

1934 సంవత్సరము జనవరిమొదలు సెప్టంబరు నెలలోపుగ జర్మనినుండి ఇటలీకి 800 టన్నుల కిరసనాయలు, పెట్రోలు ఎగుమతి చేయబడెను. కాని 1935 లో 9 నెలలలో 2800 టన్నుల కిరసనాయలు, పెట్రోలు ఎగుమతిచేయబడినది.

* * *

అబిసీనియను ఆయుధ సామగ్రిని సప్లయిచేయవలయునని అబిసీనియా ప్రభుత్వమువారు బ్రిటను కంపెనీలకు పెద్దఆర్డరుల నిచ్చిరని తెలియుచున్నది. బెల్జియం, జెకోస్లావికియా దేశములకుకూడ ఆయుధసామగ్రి సప్లయికి గొప్ప ఆర్డరులు యివ్వబడినవి. బెల్జియం నుండి కొంత సామగ్రి యిదివరకే పంపబడియుండెను.

* * *

ఇటలీ సైన్యాలు మొదట ఆడోవా మీదికి దాడివెడలుటలో గొప్పపొరబాటు గావించిరి. తమకుమునుపు కలిగిన పరాభవానికి ప్రతీకారమొనర్చవలెనను తలంపుతో వెళ్లిరి. ఈపట్టణాన్ని వశపరచుకొనుటచే ఆడిస్ అబాబా సైకిపోవుటకుగాని, ముఖ్యమైనదేశమును స్వాధీనపరచుకొనుటకుగాని యెట్టి వ్యూహాత్మక లాభాలు కలుగవు. ఆజేవిధంగా ఎరిట్రియా, ఓగడెన్ ప్రదేశాలు కూడాను. ఇటలీవారికి వచ్చేఆహారపదార్థాలు, మందుగుండు సామానులు వృథాగా ఖర్చయిపోతున్నాయి.

* * *

నెలపర్యంతంగా ఆంక్షలు, ఆంక్షలని అంటున్నారేగాని పర్యవసానం తేలలేదు. ఆనేకమారులు సమితిసమావేశాలు జరిగాయి కాని ముహూర్తం వాయిదాలు పడుతూనేవుంది. ఇటలీవారిచర్య అక్రమంఅనితోచినప్పుడు ఆంక్షల విధానాన్నియింత ఆలస్యంచేయుట సబబుగాలేదు. పిల్లికి చెల్లాటం, ఎలుకకుప్రాణసంకటం అన్నసామెతలాగుంది సమితివ్యవహారం. ఇటలీపట్ల ఆంక్షలు ప్రయోగిస్తామని సమితిఅంటే, వీరుప్రయోగించేదానికన్నా ముందుగనే బ్రిటిషువారి వస్తువులపై ద్వేషము రోములో ప్రకటింపబడింది.

* * *

యుద్ధమును అంతమొందింపబడు ప్రయత్నములను అన్నివిధములతోడ్పడి ప్రపంచశాంతికై తమపలుకుబడినంతను వినియోగింప బ్రిటిషువారు సిద్ధముగ నున్నారనియు కాని ప్రపంచమున శాంతిని నిలువబెట్టుటలో తమ్ముసంరక్షించు కొను శక్తి ప్రథమముగ నుండవలెననియు హోరు గారు గిల్డుహాలునందు జరిగినసభలో తెల్పిరి. ఈ మాటలు వీరిభావిచర్యయందు అనుమానమును కలుగజేయుచున్నవి.

* * *

సమితిలో సభ్యులుగలేని రాజ్యాలు ఆంక్షలను అమలుపెట్టుటలో సమితికి సంపూర్ణముగ తోడ్పడినగాని ఆంక్షలు ఫలింపజాలవు. ఆంక్షలు అమలుపరచు 18 తేదిలోపల ఎన్నిమార్పులు కలుగునో చూడవలసియున్నది.

## ఇటలీ పరాజయము.

12 తేదీన దక్షిణరంగమున డగ్గాబురు సమీపమునఉన్న అనలే గ్రామమువద్ద అబిసీనియనులు ఇటలీ సైనికదళమును ఎదిరించిరి. అబిసీనియావారివద్ద కేవలము తుపాకులు మాత్రమేయుండెను. ఇటలీసైనికులు టాంకులనుండియు, మరఫిరంగుల తోను వర్షము కురిపించుచుండినను అబిసీనియను లెంతమాత్రము సరకుచేయక అత్యద్భుత సైన్య సాహసములతో ఎదిరించి 4 టాంకులను, 2 మరఫిరంగి మోటారులను పట్టుకొనిరి. 6 గురు ఇటలీ సైనికోద్యోగులు, అనేకులు ఇటలీ అస్కారి సైనికులు మరణించిరి. ఉత్తరరంగమునకూడ అబిసీనియనులు ఇటలీసైన్యముల నెదరించి అనేకమంది నాయకుని ఆక్రమించిన సైనికులను చంపిరనియు తెలియుచున్నది. ఇటలీసైనికులు చిక్కుదోవల చిందరవందరగా పరుగిడుచున్నారు.

* * *

ఇటలీసేనలు ఆక్రమించుకొనిన ప్రదేశములందు 16000 మంది బానిసలకు స్వాతంత్ర్యమివ్వబడినదనియు, యీపనియందున ఇటలీసేనలు అడి (హోరవ 8 తేదీ వాల్లవ పాలంక్రింద యాదుండు

నకలు మందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరాలుగా ప్రఖ్యాతి కెక్కినది. కేవలము బాధనాశని.

# అమృతాంజనము




అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును పార్శ్వపు నొప్పుల బారద్రోలును, పోట్ల పోగొట్టును, బెణుకుల భేదించును, వాపుల రూపుమాపును. దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజనము డిపో,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.




## నెల్లూరు జిల్లా కోఆపరేటివ్ బ్యాంకింగు యూనియన్ వారి ప్రకటన.

ఫిక్సెడ్ డిపాజిటు తీసుకొనెదము. సంవత్సరమునకు 100-కి రు 3 లు వడ్డీ ప్రకారము వక సంవత్సరపు డిపాజిట్లే గైకొనెదము. ఇతరవివరములు మాయొద్ద కనుగొనవచ్చును.

కో ఆపరేటివ బ్యాంకి కార్యాలయము, ట్రంకు రోడ్డు, నెల్లూరు. 28—8—35 } కె. కృష్ణరావు, కార్యదర్శి.



## 1935 ఫోర్డు V 8. కారులు ట్రక్కులు.




నవీన పద్ధతులతో అమర్చబడి, తక్కువ ఖర్చుతో నడుగెత్తు ఫోర్డు V. 8. మోటారు కారులనుకొని లాభము పొందుడు.

నెల్లూరు ఏజెంట్లు:—ఎ. రాఘవయ్య అండ్ సన్స్,
ట్రంకు రోడ్డు, నెల్లూరు.



## శ్రీలక్ష్మీ సుగంధ వక్క పొడి.




చాలా శ్రేష్ఠమయినది. యిది మంచివక్కలతోను పన్నీరు పరిమళ సుగంధ ద్రవ్యములతోను శాణ్యముగా తయారు చేయించుచున్నాము. సోదరులారా యెల్లప్పుడు వాడి తృప్తి చెందుడు. యిదిన్నిగాక, పదరు మార్కుగల సువాసన పొగాకున్నూ చాలా శ్రేష్ఠమైనది. యెల్లప్పుడును సదా వాడి తృప్తి చెందుచుండని గుణము తెలుసుకొన తలచిన తరచుగా దినదినము వాడిన మీకే తెలియగలదు.

శ్రీ లక్ష్మీ సుగంధ వక్క పొడి స్టోర్సు,
ప్రొప్రయిటర్సు, A. H. P. R.
వగైరా ...


## నెల్లూరు తాలూకా రామాయణం

(ఒంగోలు విలేకరి)

### వకీలు వ్యాపారం.

ఈతాలూకా అవరకలి శిస్తురాతీల దావాలు వగైరాలు హోరాహోరీగా పోరి బల్లగుద్ది వాదించే వకీలుగిరి ఒక టి న్న రవు రుపాంతరమండి యిజా. వెంకట్రంగం శ్రేష్ఠిగారి స్వాధీనంలో ఉండింది. శెట్టిగారు కన్యకా పరమేశ్వరిలో విక్యం పొందిన తర్వాత వారసత్వంతో కుమారుడుగారి అక్కిమీద టెంపరరీ ఉత్తర్వు చేసివారం తిరక్కముందే ఈ డ దీ సి జస్టిసుపార్టీ గోపాలరావు నాయుడు గారికి దఖలు పడుపబడింది. శెట్టిగారి కుమారుడు రాజాగారికి ఓటిచ్చి పాపం కట్టుకొన్నాడట! పాపమింతకాలం ఈతముక్కల, మదనూరు కేసులు దప్పతక్కినవన్నీ గెల్పించినందుకు శెట్టిగారి మరణానంతరం ఎస్టేటువారు ఈకృతజ్ఞత చూపడం జస్టిసు నాయుడుగారికి గూడ గుణపాఠంగా ఉంటుంది.

### 24 మాసాలుగా జీతాలు లేవు.

జీతాలు యివ్వలేనివారు ఉద్యోగుల్నెందుకయ్యా నియమించడం అంచూరు సుబ్బానాయుడుగారి మాదిరి. గ్రామాల్లో కరణాలుండడగ చాకిరి సరిగా చేయడంలేదని అకౌంటెంట్లని నాలుగైదు రూపాయల జీతంతో ఏర్పరిచారు. వారికి 24 మాసాలుగా జీతాలులేవు. అల్లాలల్లాడుతున్నారు. ఎవరికి చెప్పుకొన్నా విసెడిక్కడికి మొన్న జరిగిన గుంటూరు కోటి రూపాయల జస్టిసు మీటింగు నుండి కుమార రాజాసాహెబ్ గారు కారులో వెళ్లేటప్పుడు నంచికలపాటి అకౌంటెంటు రామసింగు ఆమోటారులో ఎక్కి కుమారరాజాగారి చెవులు తూట్లు పొయ్యేట్లు మొరపెట్టుకున్నాడు పెళ్లూరు నుండి నెల్లూరు దాక. కాని ఏంలాభం మామూలే.

### 6 మాసాల జీతాలు 12 నెలల బత్తాలు.

ఇక తాలూకా వారిగతి చూస్తేనా 6 నెలల జీతాలు, 12 నెలల బత్తాలు అంతుతే. తహసీలుదారు నడిగితే రంతుల్లా సాహెబ్ కాలంనాటి ఎస్టేటు G. O. చూపిస్తాడు చెక్కులు ఖర్చు వ్రాయకూడదని. పాములపాటి వెంకట కృష్ణయ్యగారన్నా ఈ జీ. వో. రద్దుకు శాసనసభలో ఒక బిల్లు పెడితే బాగుండును. పెద్దఅధికార్ల కేమో జీతాలు ఒకసారివస్తే చాలు. చిన్నజీతగాండ్లకు కోమట్ల ఖాతా గూడ ముగిసింది. ఊళ్లో చిట్టెడు గింజలు పుట్టే దిక్కులేదు. డిసంబరు నెల కడితే నేగాని జీతాలివ్వరని ఒక పదంతి రుపాక మాదిరి తైల్లేరింది. దీన్తో హాదలి పోతున్నారు చిన్న నౌకర్ల పెళ్లాలు పిల్లాబిడ్డను పోషించుకోలేక.

### పెళ్లూరు గ్రామాధికార్ల పోటీ.

1336 ఫసలి బంజరు శిస్తుదావాలు తోసివేసిన తర్వాత నగరివారు పట్టాలోని 6 వ కలం తీసివేసి పట్టాలు యివ్వబోగా ఎవ్వరు తీసుకోలేదు. జగా కొరైతులలోగూడ ఈవిషయం ప్రకటింపబడింది తీసుకోరని ఎస్టేటువారి నోటీసుకు వచ్చిన విషయమే! దిక్కల్లా 1344 ఫసలీలో చిట్టాలు తయారుచేయమని స్వామలు ఆఫీసరు కర్ణంలో చెప్పగా మైకారణంతో రైతులు ... భయంతో ఉన్న సంగతులు ... ఆఫీసరు మునసబు ... ఉంటే ...

వంతో సరేనని తాంబూలంబట్టి తయారుచేశారు పాపం మునసబ్, కాని వాటిని రుంగతోకొక్కి తిరుగా కర్ణంచేత తయారు చేయిస్తున్నారు క్రొత్త చిట్టాం పట్టాలు. కాని రైతులుమాత్రం 6 వ కలం తీసివేస్తే పట్టాలు ముట్టుకోము అని మొండిపట్టుతో ఉన్నారు. ఈకర్ణం, మునసబ్ పార్టీలతో వరిగ చేరకు యిబ్బందికలగకే యీసంవత్సరం. లేకుంటే యీపాటికి నడకలు సాగకుండా ప్రతిభూటకిస్తు దినూలంటు పశువుల వెనక్కు కొట్టడంతోనే సరిపొయ్యేది.

### పేష్కారుగారి ఆగమనం.

పేష్కారు సూరయ్యగారి ఆగమనం చురుగ్గానే ఉంది. చలాగ్గా తిరుగుతున్నారు మంచిపేరు సంపాదించాలని. ఈతముక్కల, తిమ్మ సముద్రం వగైరా గ్రామాలు దర్శించివచ్చారు కాని రైతులు ఏం చెప్పుకున్నా మరుమాటలేదు. మూగ చేనుదీ మాదిరి నటించి వచ్చారు. వీరి ప్రజ్ఞాధిక్యాలన్నీ నియోగిమూక అప్పుడే గమనించారు. సూరయ్యగారికి మాహీత లేమిటంటే ఇంతట్టునా రాతే నామా యిచ్చి కృష్ణ రామా యని యింట్లో కూర్చుంటే రైతులు బాగుపడుతారు, వారికి క్షేమమే! జీతాలతాసించి వచ్చేవారికి మాధర్మోపదేశాలు ఎక్కతయా!


## నెల్లూరులో ఎలక్ట్రిక్కు దీపాల అనష్టం

ఎలక్ట్రిక్కు దీపాలురాకముందుండేవి గ్రుడ్డిదీపాలైనా చీకటి రోజుల్లో తెల్లవార్లు వుండేవి. ఇప్పుడు ఎలక్ట్రిక్కు దీపాలు అమావాశ్యనాడు కూడా 12 గంటలపైన వుండటంలేదు. మంచి దొంగపొద్దుకు ఆరిపోతున్నాయి. ఎలక్ట్రిక్కు దీపాలు యింకా వెయ్యని సందుగొందుల్లో వుండేవి మునపటి గ్రుడ్డిదీపాలైనా చీకటిరోజుల్లో తెల్లవార్లు యుంటూయున్నవి. ఎలక్ట్రిక్కు దీపాలవలన లాభం యిది.

—(ఒక విలేకరి)


## పండ్లు కట్టబడును

డాక్టర్ యం. కె. కోరాగారి
దంత చికిత్సాలయము,
ట్రంకు రోడ్డు, నెల్లూరు.



ఆహారమును బాగుగా నములుడు! జీర్ణశక్తి పెంపొందించుకొనుడు! ఆరోగ్యమును పొందుడు! చెడిన, ఊడిన దంతములను పూర్తిగాగాని విడివిడిగా ఒక్కొక్కటిగాగాని కట్టించుకొని, సౌందర్యమును పొందుము. యౌవనులగుడు!

సౌందర్యమే సౌఖ్యము.

దంములసెట్టు గ్యారంటీ ఉపయోగము

దంతములకు, చిగుళ్లకు సంబంధించిన అన్ని వ్యాధులలో మా సలహాకొని చికిత్సాంగును నాశ్రీలు ...

# పల్లెత్రోయ్యాలి?

(షేక్ దావూద్‌సాహెబ్)

—:§:—

(1)

తీయని గొంతుతో "కలువతీయుడు" ఏలపదాలబాడ, క్రొం
దీయని పల్లెతోయ్యాలి! ప్రతిక్షణ మీ సుధ జీవితమ్ము భా
వాయత సౌధసీమల విహారమొనర్చుట గాంచినంత నా
కా యదనెప్పుడైన కలదాయని చింతమొనర్తు లేబవల్

(2)

పలకలు గ్రమ్మ, నీవలపు చూచిన ఏలపదాలలోని, తీ
పులుకుచి చూచినంత నవమోహిని; చింతలదొల్చినైన నా
తలపున రేకులెత్తె మృగతృష్ణయ తత్వ మొకింత నూర్యశో
భలకు జిగుర్చు పద్మిని నవ ప్రణయమ్ము తిరస్కరించుచున్

(3)

గనినను గూరుచుండి తమకమ్మున పైరుల జూచి తీపు పొం
గిన భవదీయ గానము మృగీ చపలాక్షిరో? విన్నయంత నా
తెరువు పునీతమయ్యె నిక తత్పరతి స్వంభావి జీవిత
మ్మును సఫలమ్ము చేసికొన బూనితి పాడుమ తృష్ణదీరగా

(4)

చివికి వియోగవల్లరులచే పెనగొన్నది నామనమ్ము నీ
నవ నవలాస మోహన మనః ప్రియమైన కవిత్వరావ మీ
చెవులకు సోకినంత వెత చిట్టడవింబడి పోవ హర్ష మ
ద్భవమయి సౌంద్యకాంతులకు స్వాగతమిచ్చెను కొంచెమాపగా౯

(5)

కేవల కీర్తివల్లరులకే వికసించిన నీకవిత్వమున్
పూవుల సౌరభప్రకృతి పుణ్యవతీ! పులకించు సస్యపు
భావములందు జొచ్చుట భవచ్చరణంబుల మేనువాల్చి ని
ద్రావహ నవ్యజీవన పథాల మెలంగ తలంపు జూపెదున్

(6)

కమ్మగ పాడిపాడి మృదు కంఠ మలంతకు పాలుచేసి సౌ
ఖ్యమ్మును గోలుపోయితని గాదె! విచారు వహించి తీవు దై
న్యమ్మొక భూతమంద్రు లలనా యది ప్రాణిని మ్రొచ్చివైచు గా
న మ్మొనరింపుమా! సుగమునం బులకించెద పొంగి పోయెదన్

(7)

నను గడుదీను నీవు నయనంబుల సొంపులు చిందిపార గాం
చిన కడకంటి చూపుటభిషేకము చాలదె జీవితార్థమే
తనుపగ కోమలీ! మరియు దానికి తోడుగ తేటవట్టి తీ
యని గళమెత్తి ఏలపద మాలవనం బొనరింపు మింపుగన్

(8)

నరుడను నాహృదంతమున నాటిన నీకవియప్రసూన మా
ధురి వృథపోవునా! సమయమస్తిరిగాని వనాలమాల నీ
యుబుత నలంకరింపనె యొయారి! ప్రభుత్వమే లభ్యమైన, నా
యటి మటి యేలదాల్చుమ రసార్ద్ర పురస్కృత పద్యమాలికల్

(9)

వేదనెనంబు నీహృదయవీధిని ప్రాకునె యెన్నడైన సం
పాదన సేయలేక వగపాలగు సోమరినంటుగాక హృ
ద్వేది నలంకరించితివి తీయని పాటల "సౌఖ్య" మయ్యె కొం
తా దయయుంచు మెల్లనను తెప్పక నూతన పహాస్మదాటినన్

(10)

నినువిడనాడు నాహృదయనీరజమే ముకుళించుచుండె నై
నను పొరుగింటి కోడలవు నాయనురాగము విశ్వ మోహనా
ధనమని నమ్మపోకుమ! మదంబున కొందఱు జారమూర్తులో
య్యన కనుగీటవత్తురదె యట్లు గనుంగొన కింటి కేగుమా!

(11)

పతినెటనున్నవాడొ నినుబాసి వియోగము సైపలేక హా
ర్పతియను సౌంద్యకాంత పరిరంభకు దార్కొనె నింటికేగగా
మతకముపూను పెండ్లినడమానుమ కాలుగదిల్చిపొమ్ము! జీ
వితము సుధాస్రవంతిగతి వేకువదాక స్రవింపజేయుమా?

(12)

ఈమడిగట్లపైన పులకించెను చూపుల జూచి నిర్మల
ప్రేమ హృదంతరాన జిగురింపగ జేసితె పాదిగట్టి యిం
కేమిటి సిగ్గుచూపు ప్రసరించుట నీగళ మాధురీ కృపా
స్తోమము చేత కొంతమనసుం దడిసేయుమ యప్పుడప్పుడున్.

---

# పంచాయతీ బోర్డులు

## నెల్లూరు జిల్లాబోర్డు యింజనీయరుగారు టెండర్లుకోరమనుట.

(ఒక విలేఖరి)

ఈ సంవత్సరం ఇండియా గవర్నమెంటువారు దయదలచి యిచ్చిన కోటిరూప్యములలో కొంత భాగము పంచాయతీ బోర్డులకొరకు ప్రత్యేకించబడి, ఒక్కొక్క పనికిమాత్రం నిండు గ్రాంటు యిచ్చుటకు తీర్మానించుకొనినటుల, లోకల్ బోర్డుల ఇనస్పెక్టరుగారు పంపు వుత్తర్వులనుబట్టి గ్రహింపవలసి వచ్చుచున్నది.

పంచాయతీబోర్డుల నిర్మాణ కార్యములయందు కార్యభారమంతయు పంచాయతీబోర్డులకే వదలి వేయబడి, పైరనీమాత్రం యింజనీరింగ్ శాఖ వార్కి యిచ్చియుండుట లోకవిదితము.

అయితే, మన జిల్లాబోర్డు ఇంజనీయరు గారిచే యిప్పుడొక క్రొత్తనాటకము ప్రారంభింపబడినది. ఆకేమన, యూనియన్ మ్యాన్యువల్‌లోని కొన్ని శిక్షనలు ఆధారము జేసుకొని, అందులో గల డిపార్టుమెంటల్‌గా గాని, కాంట్రాక్టుకు యివ్వబడిగాని, పనులు నిర్వహింపబడవచ్చును. అయితే కాంట్రాక్టుకు యివ్వబడినపుడు ఎంతమొత్తముదరకు, ఎవరికి యివ్వవచ్చునను విషయములు తాలూకాబోర్డు ప్రెసిడెంటు గారిచే తీర్మానింపబడవలెనను దాని సాధారణముగ గైకొని, లోకల్ బోర్డుల యినస్పెక్టరుగారు పంచాయతీ బోర్డులకు పనుల నిర్వాహణభారము అప్పగించి యుండినప్పటికిని, దాని నర్థము జేసుకొనజాలక, "గ్రుడ్డివాడు, గ్రుడ్డివానికి త్రోవజూపితే ఇద్దరు గుంటలోపడుదురు" అను బైబిలులోని వాక్యము మేరకు, పంచాయతీబోర్డుల తరపున చేయబడు పనులకు, టెండర్లు యెవ్వరిచే కోరబడవలెను, ఎంతమొత్తముదరకైనది తనకు తెలియజేయబడ వలసినదిగా శ్రీ డిస్ట్రిక్టుబోర్డు ప్రెసిడెంటుగారు, శ్రీ డి. బి. ఇంజనీయరుగారి సలహామేరకు, లోకల్ బోర్డుల ఇనస్పెక్టరుగారి కోరుట పైనుదహరించిన బైబిల్ వాక్యమునకు పరిపోవుచున్నది.

పబ్లిక్ డిపార్టుమెంటువారి పనులకును మైనర్ యిరిగేషన్ చెర్వుల రిపేర్లు మొదలగు పనులయందును, యేగ్రామములలో పనులు సాగించబడుచున్నవో, యాప్రదేశములందు నివసించు, ఆయకట్టుదార్లకే యివ్వగలసిట్లు గవర్నమెంటు వారి యుత్తర్వులు గలవు.

రెందుకనగా, అట్టివారు మాత్రమే తాము కంట్రాక్టుకు తీసికొనిన పనిలో నుండి విశేషలాభమును పొందవలయునని కోరికను మానివేసి, కాంట్రాక్టు మొత్తముగు, అతనికే వినియోగించి, మంచిపనిని, (అనగా గట్టిపనిని) చేసి చూపింతురని గవర్నమెంటువారు తలంచుట చేతనే, యీ మేరకు వుత్తర్వుల నిచ్చియున్నారు.

ఆరీతిని పంచాయతీ బోర్డులకు సంబంధించిన పనులకు, సదరు కార్యనిర్మాణబాధ్యత పంచాయతీబోర్డులకే గవర్నమెంటువారు యేర్పాటు చేసియున్నారు.

అయితే, నెల్లూరు జిల్లాబోర్డు తమ ఇలాకా జిల్లాబోర్డు రోడ్ల మెయిన్‌టెనెన్సు వగయిరా పనులకు టెండర్లు కాల్‌ఫార్ చేసి కంట్రాక్టరులు యెస్టిమేటు రేటును, యెంత తగ్గించిరైనను, తమ పేరుతో కంట్రాక్టు వచ్చినదని అనిపించుకోవలెనను ప్రజ్ఞతో తమపనులను తీసికొని సదరు తగ్గింపుపనులను చక్కగా చేయుటకు గిట్టక, బూటకపు పనులుజేసి, యెంత భ్రష్టాగా తమ జిల్లాబోర్డు రోడ్లున్నవో, అస్థితికే తెచ్చుటకు కాబోలు, తక, తక ; యొకానొక గ్రాంటును పొందే పంచాయతీబోర్డు పనులకుగూడ టెండర్లు కోరవలెననుట.

మన ఇంజనీయరువారు శ్రీ గవర్నమెంటు వారికి యీ క్రొత్తపద్ధతి నేర్పింపబూనుట, గ్రుడ్డు పోయి పిల్లనెక్కిరించిన సామెతగా నుంటున్నది. అయితే వీరు వ్రాసినంత మాత్రములోనే మంచి చెడ్డలు యోచించక, యీపద్ధతి నంగీకరించుటకు, గవర్నమెంటువారు మన జిల్లాబోర్డు ప్రెసిడెంటు అంతటి గ్రుడ్డిప్రభువులు గాజాలరని తలచెదను.

మన డి. బి. యింజనీయరు వారికి, పంచాయతీ బోర్డుల గురించిన వ్యవహారములలోనుండు శ్రద్ధలో ఆర్ధాంశమైనను, తమ ఆఫీసుకు సంబంధించిన వ్యవహారాలలో ముఖ్యముగ డ్రాయింగ్ బ్రాంచిలో సంవత్సరాలాదిగ, నిలచి మూలుగుచుండు ఎస్టిమేట్లు, ప్లానులు, మొదలైనవి తెవించి, బైటవేయించి యుండునుగదా!

---


# లకోటా ప్రశ్నలు.

ప్రత్యక్ష నిదర్శనం.

మీ నీళ్ల కవరులోని అయిదు ప్రశ్నలకు ఫలితములు [illegible] సంపూర్ణముగా రు 1-8-0. [illegible] రు1-0-0. [illegible]

శ్రీ సరస్వతీ జ్యోతిషాలయము.

[illegible]

తా॥ [illegible]

## పామూరు యస్టేటు

(నిర్మొగమాటి).

పామూరు యస్టేటు పరిపాలన రాను రాను అధోగతి పాలగుచున్నది. దీనికి ముఖ్యకారణము అందుండు అడ్మినిస్ట్రేషను (Administration.) ఏమంటే ప్రధానఉద్యోగి (మేనేజరు) చిమట వీరాంజనేయులుగారు. వారితమ్ముడుగారే శిరస్తాదారు (Next immediate officer.) తమ్ముని కొమారులులే గుమాస్తా. మేనేజరు అల్లుడుగారు. అల్లుడు అన్నగారు మరి యిద్దరు గుమాస్తాలు. మేనేజరు బావమరిదిగారు. రివిన్యూ యిన్స్పెక్టరువారు మరిఏ ఒకరిద్దరో వుంటే వారు విధేయుల లిస్టులో చేరినవారు. కారణము విధిలేక కాబోలు, ఈవిధమైన అడ్మినిస్ట్రేషను ఏ యస్టేటునందునూ అగుపడదు, ఇతర యస్టేట్లయందలి లోపాలోపములు పూర్తిగా వెల్లడియగుట ఈ యస్టేటునందు కాకపోవుటకు ఇదే ముఖ్యకారణము. ఇదిగాక ఈ వీరాంజనేయస్వామివారికి అతికోపము. ఏదైనా చెప్పుకోడానికి గూడి రైతులు భయపడుచున్నారు. షుమారు 3, 4 సంవత్సరములనుంచి కంబాలదిన్నె గ్రామ రైతులను యస్టేటువారు పెట్టుబాధలు యింతింత అనరాదు. శిహాయిజమ భూముల తగాదా నొకదానిని కల్పించి అందును గురించి రైతుల కనేక యిబ్బందులు కల్పించిరి. ఎచ్చట చూచిననూ రైతు అధోగతికి పోవుచుండు ఈ విషమ పరిస్థితులలో రైతెచ్చటనుంచి ద్రవ్యము తెచ్చి యివ్వగలడో చదువరులే ఊహించుకొందురు గాక. తుట్టతుదకు దావాచేసిరి. కాని మరేకారణము చేతనో విత్ డ్రా చేసుకొనిరి. రాజీ పరిష్కారమునకుగాను ప్రజానురంజకుడును పెద్ద రైతులలో ఒకడును అగు విప్పగుంట వెంకట నర్సయ్యగారిని రైతులు కోరిరి. వారు రైతుల నిమిత్తమై తమపనులు సహితము వదలుకొని పామూరువచ్చి ఎన్ని విధములనో ప్రయత్నించిరి. కాని ఉపయోగము లేకపోయెను. రాజాగారితో ఎవిధమైన వుత్తర ప్రత్యుత్తరములు జరుపుచుండిరో గాని రైతులను మాత్రము వదలలేదు. ఈలాంటివన్ని బయటికి వచ్చుటకుగాని రాజాగారికి తెలియుటకు గాని యస్టేటంతా వారే. ఏవి ఎట్లుండినను దైవానుగ్రహంవల్ల కంబాలదిన్నె వగైరా గ్రామములు మరెవరికో బాకీలోకిపోయినవట. ఇది నిజమైతే ముందువారి పరిపాలన ఎట్లుండిననూ ఇప్పటికి గట్టెక్కినట్టే. ఈ యస్టేటు బత్తా కంచెల దరఖాస్తులు చరిత్ర వచ్చేసారి వ్రాస్తా.

## అన్నగాదు అర్థాన్నమూ గాదూ.

(ఒక విలేఖరి)

పర్వేపల్లి వెంకటసుబ్బమ్మ కుమారుడని, డిక్రీలో పర్వేపల్లి రామమ్మగారి కుమారుడు రాఘవయ్యగారిని ఎస్టేటువారు వాయిదాగాచేర్చిన అవ్యక్తపు రేసుతో, రాఘవయ్యగారి జప్తి ఆస్తిని గూర్చి వారసత్వపు విచారణకు నవంబరు 1 తేదీకి వాయిదా వేయబడియుండెను. ఈ వారసత్వపు నిరూపణకు ఎస్టేటు పక్షమున కరణము రి॥యిన్స్పెక్టరు, సాక్షులుగా వచ్చియుండిరి.

లేటు వెంకటసుబ్బమ్మ భర్త కరిణీకంలో సగభాగస్తుడున్నూ, సదరు వెంకటసుబ్బమ్మ డిక్రీలోని భూములను పరోక్షబాకీకి జప్తికాబడి యాలంలో కొనుగోలుచేసినవాటిని తిరుగా కొన్నవాడున్నూ అయిన సాక్షిసాక్షిగా రాబడిన కరణంగారు, అసలువారు మాట్లాడుకొని ఈ గుట్టంతా రైటుబడి తన నెత్తిమీద కొరుగుతుందేమోనని కరణం భయపడ్డాడో ఏమో అందరు కలబలుకొని రాఘవయ్య వారసత్వాన్ని ఎస్టేటువారు వదలుకొన్నారు. కాని వీరు వదలుకొంటే సబ్ కలెక్టరు వారూరకొంటారా! అనవసరంగా రాఘవయ్యను ఖర్చులపాలుచేసి శ్రమబెట్టినందుకు ఎస్టేటువారు రు 10 లు రాఘవయ్యకు ఖర్చులు కట్టివ్వమని తీర్పు చెప్పారు. యీ ఖర్చులు తోసివేయుమని ఎస్టేటు అధికార్లు రాఘవయ్య చేతులు బట్టుకొని బ్రతిమాలినా రాఘవయ్య వినలేదు. యీలాటి అవ్యక్తప్రసక్తుల నికనైనా మానుకొంటారా!

## వరకవిపూడి వార్తలు

పోలారెడ్డిగారి తల్లిన్ని, కాంగ్రెసులో జైలుకువెళ్లిన కోసాటి చెంచులక్ష్మమ్మగారి తల్లి తల్లిన్ని అయిన ఆదిలక్ష్మమ్మగారు తన 80వ యేట అక్టోబరు 8 తేది మరణించినది. ఆమెగారికర్మ నవంబరు 8 తేది జరిగినది. ఆమెగారి ఆత్మోపకారంతికి 5,6 వేలమంది పేదలకు అన్నదానము జరిగినది. 500 గజముల గుడ్డలు నిరుపేదలచూచి పంచిపెట్టబడెను. బ్రాహ్మణసంతర్పణ దక్షిణలు అవసరమన్నా అనవసరమన్నా శాస్త్రోక్త ఆచారప్రకారం సాగించారు. ఇట్లే ఇతరులును అనవసర ఖర్చులక్రింద వృథచేయుటకన్న పేదలకు అన్నదానము, వస్త్రదానముక్రింద ఖర్చుపెట్టుట ఇహపరసౌఖ్య సాధనముగదా!

ఒకవిలేఖరి.

## హిందీ భాష.

### కొచ్చిన్ సంస్థాన మార్గదర్శకము.

కొచ్చిన్ సంస్థానంవారు హిందీవిద్య గరపుటకై నొక ప్రొఫెసరును నియమించి తోటి సంస్థానములకు, యూనివర్సిటీలకు మార్గదర్శకులైరి. హిందీభాషయందభిరుచి నానాటికి అభివృద్ధిచెందుచున్నది. వీరిమార్గదర్శకమును గమనించి ప్రతిశాలయందును హిందీ వుపాధ్యాయులను నియమించ కళాశాలా అధికారుల విధియైయున్నది.

## విచిత్రతర జ్యోతిషము.

జాతకమున్నా—లేకున్నా—"ప్రశ్న" యని వ్రాసి, టైము తేది వ్రాయుడు. 2 ప్రశ్నలకు ప్రశ్న జవాబులు రు. 1. గ్రహ ఫలం రు. 1, జీవితచరిత్ర రు. 8, శ్రీ పద్మా ఆస్ట్రాలాజికల్ హోం, కొత్తగ్రహారం, కాశీ బుగ్గ పోస్టు. (గంజాం.

జ్వరమునుండి కాపాడు కొనుడు.

కర్నిక్ ఏగ్ మిక్చర్

జ్వరము, మలేరియాజ్వరము మొదలగువాటికి ప్రాచీన ఔషధము. కేవలము 2, 8 మోతాదులలోనే జ్వరక్రిములను చంపి జ్వరము రానీక ఆటంకపరచును. సీసా 1-కి వెల అ. 12/- వి పి. ఖర్చులతో డజను 1-కి రు. 8—2—0.

అన్ని దుకాణములలోను దొరకును.

చిన్న గ్రామములకు ఏజంట్లు కావలయును.

దరఖాస్తు పంపుకొనుడు:—

కర్నిక్ ఏగ్ మిక్చర్ డిపో,

గిర్ గామ్, బొంబాయి.




Madras Agents:—DADHA & Co.
Nellore Agents:—Pothuru Lakshmiah Chetty.

స్టౌ బీడి




ఒకసారి పీల్చి పొగాకుయందలి సువాసన గమనింపుడు.

## ది స్టార్ ఆఫ్ ఇండియా

ఇండస్ట్రియల్ అండ్ జనరల్ అస్యూరెన్సు
కంపెనీ లిమిటెడ్

8, శంబుదాసువీధి, మదరాసు

### అభివృద్ధి

| | | |
|---|---|---|
| చేరినవ్యాపారము | రు. | 27,00,000 |
| పూర్తిచేసిన వ్యాపారము ... | ,, | 20,00,000 |
| దాదాపు ఆస్తులు ... | ,, | 2,00:000 |
| గవర్నమెంటు హామీలపెట్టుబడి | ,, | 95,000 |
| చెల్లించిన క్లయములు (ఇండస్ట్రియల్) స్కీములు. | ,, | 2,50,000 |

"కంపెనీ నిర్వహణ చాకచక్యమునకు కంపెనీ వారిని ప్రశంసింపక తప్పదు. ప్రస్తుతపు పాలసీదారులు రాబోవు పాలసీదారులు కంపెనీ పరిస్థితులకు గర్వించవలసిన అవకాశము కలదు" అని అక్చ్యూయరీ కె. బి. మాధవగారు ప్రశంసించియున్నారు.

ధారాళమైన కమీషను వేతనముపై పలుకుబడిగల.
ఏజంట్లు కావలెను.

యమ్. యస్. ఆర్. ఎ. గుప్త,
మేనేజింగు ఏజంటు.

చిన కార్యములను చూచుచుండుటకును "జమీనుదారు' అనుపేరుతో ఒక యుద్యోగస్థుడు నియమింపబడును. ఆయన లోకలుగవర్నమెంటువారి యధికారముక్రింద పనిచేయవలయును.

4 వ సెక్షను:—పొగాకుపన్ను వసూలుచేయు జవాబుదారీయును లయిసెన్సులనిచ్చు అధికారమును ఈయాక్టులో చెప్పబడిన యితర కార్యములను నెరవేర్చుపనియును జిల్లాకలెక్టరుపై నుండును. ఆయన లోకలుగవర్నమెంటు యొక్కయు కమిషనరుయొక్కయు వుత్తరవులకు లోబడి పనిచేయవలయును.

5 వ సెక్షను:—అవసరమునుబట్టి, ఏజిల్లాలోనైనను, జిల్లాకలెక్టరుకాకుండ, యూశనిచేయుటకై కలెక్టరు అధికారమును చలాయించుటకు ఎవరినైనను కలెక్టరుగా నియమించుటకు లోకలు గవర్నమెంటువారికి యీ సెక్షను అధికారమిచ్చుచున్నది.

6 వ సెక్షను:—లోకలు గవర్నమెంటువారు గాని, వారి యుత్తరవులకు లోబడి కమిషనరు గాని, "పొగాకు ఉద్యోగస్తుడు" అనుపేరుతో ఎవరినైనను నియమించుటకును, ఈయాక్టులో చెప్పబడిన కొన్ని కార్యములను నెరవేర్చుటకు తగిన యధికారములను ఆయనకీయవచ్చును.

7 మొదలు 11 వ సెక్షనువరకు పైన తెలుపబడినది.

12 వ సెక్షను:—లయిసెన్సులు యిచ్చుట, వాటిలో షరతులు నిర్ణయించుట లయిసెన్సుఫీజులు నిర్ధారణచేయుట మొదలగు లయిసెన్సులతో సంబంధించిన విషయములు, కమిషనరు యొక్క యుత్తరవుల ప్రకారముగా అమలు జరుగవలయును.

13 వ సెక్షను:—గుర్తులయిసెన్సుదారు కలెక్టరునకు ముచ్చిలికా వ్రాసియిచ్చుట, అవసరమయినచో హామీనిచ్చుట మొదలగు విషయములు.

14 వ సెక్షను:—కొన్ని సందర్భములలో లయిసెన్సులను రద్దుచేయుటకు కలెక్టరునకు అధికారమియ్యుచున్నది.

15 వ సెక్షను:—పొగాకు పన్నుక్రింద రావలసిన యావత్తు సొమ్ములును, ల్యాండురివిన్యూ వలెనే వసూలు చేయవచ్చును.

16 వ సెక్షను:—ఈ యాక్టునకు వ్యతిరేకముగా పొగాకును ఉంచుకొనుట, అమ్ముట చేసినప్పుడు అట్టివస్తువులను అరెస్టుచేయుటకును, రాత్రిగాని పగలుగాని, ఏప్రదేశమునైనను, తనిఖీచేయుటకును వారంట్లు జారీచేయుటకు కమిషనరునకు. కలెక్టరునకు, పొగాకు ఉద్యోగస్తునకును అధికారమిచ్చును.

17 వ సెక్షను:—అరెస్టు, తనిఖీ, పొగాకును స్వాధీనముచేసికొనుట, ఈ కార్యములు, ఎట్లు ఎవరిచే జరుపబడవలయునో నిర్ణయించును.

18 వ సెక్షను—గ్రామోద్యోగస్తులును, ఆబ్కారీ, పోలీసు, రివిన్యూ డిపార్టుమెంట్ల వారలు యావత్తు ఉద్యోగస్తులును, నవుకర్లును ఈయాక్టునకు వ్యతిరేకముగా చేయుచున్నవారిని గూర్చి రిపోర్టు చేయుచు, నేరములు జరుగకుండ చూచుటలోను, నేరములను అపుటలోను సహాయ్యము చేయుచుండవలయును.

19 మొదలు 27 సెక్షనులవరకు:—నేరములను విచారించుటలోడను, నేరస్తులను శిక్షించుటలోడను, సంబంధించినవై యున్నవి.

28—29 సెక్షనులు:—నేరము జరిగినప్పుడు పొగాకు దొరకినవారికి స్వాధీనముచేయుటగు గూర్చి.

30 వ సెక్షను:—కొన్ని సందర్భములలో నేరస్తులతో రాజీపడుటను గురించి.

33 వ సెక్షను:—నిబంధనలు చేయుటకు లోకలు గవర్నమెంటు వారికి అధికారమొసంగును.

పొగాకుమీద పన్ను విధించుటవలన రాష్ట్రీయ ఆదాయము కొంతవరకు అభివృద్ధిచెందునను మాట నిశ్చయమే. కాని పరిశీలించి చూచినచో, ఇది చాలమంది బీదరయితులకు నష్టదాయకమును పొగాకును ఉపయోగించెడి సామాన్య ప్రజలకు కష్టములను కలుగచేయునదిగను ఉండునని స్పష్టము కాగలదు. రాను రాను, పొగాకువర్తకమునకును పొగాకు వ్యవసాయమునకును నష్టము కలుగచేయునని భయము కలుగుచున్నది కావున బాగుగా యోచించి, శాసనమును తిరస్కరించుటగాని, రయితులకును, బీదలకును నష్టములేనిరీతిని సవరించుటగాని చేయవలయునని శాసన సభ్యులను కోరుచున్నాము.

లయిసెన్సుఫీజులు ఏపద్ధతులపై విధింపబడవలయునో, ఏపద్ధతులపై లయిసెన్సులను గ్రాంటు చేయవలయునో వాటి ముఖ్యసూత్రములను శాసనములో చేర్చుట అవసరము

(లోకల్ పోస్టు)


# మలయ చందనము

## సెగరోగములకు కుఠారము

నాలుగువందల యేండ్లనుండి గురుపరంపరయా వాడబడుచు అమోఘముగా పనిచేయుచున్నది. ఇది రాజకుటుంబములలో వాడుటకు కనిపెట్టబడినది. గావున లక్ష్యములేదు. పిచికారితో పనిలేదు. సెగ తగిలినట్లు మందు పుచ్చుకొనుచున్నట్లు ఎవరికిని తెలియదు. మూడుపూటలలో గుణమిచ్చును. పోటీలలో నెగ్గినది యితర విష గంధకములు చేరని రాజౌషధము డబ్బీ 2—4—0 దీని అనుపానము చందన తైలము ఔన్సు 3—0—0 రెండును ఖర్చులతో 6—0—0

గంధర్వఫార్మసీ ఇన్నిస్ పేట, రాజమండ్రి.

# రాతినార పండ్లపొడి,

పెద్ద ప్యాకెట్టు ... 0—1—0
శ్యాంపిల్ ప్యాకెట్టు ... 0—0—6


# హింటాక్ తాంబూల మాత్రలు

100 మాత్రల ప్యాకెట్టు 0—2—0.
శ్యాంపిల్ ప్యాకెట్టు 0—0—3.

అగస్త్యాశ్రమము, చిన్నబజారు, నెల్లూరు.

ప్రతి శని, ఆది వారములు మధ్యాహ్నం 3 గం॥కు ప్రదర్శనము జరుపబడును.

# క్రొత్తహాలులో బ్యాక్ బెంచి 0-2-0 మాత్రమే!




యితర సినిమాలవలె యిచట నేల లేదు
ఇప్పటికి 20,000 వేల ప్రజలచే ఆకర్షింపబడిన సాటిలేని మేటిఫిల్ము రాజము.

6—0 గం॥ ప్రతిదినం రెండాటలు మాత్రమే!! 9—15 గం॥

# శ్రీ న్యూటాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

క్రొత్తహాలులో

స్టార్ కంబైన్సు వారి గొప్ప తెనుగు టాకీ

# హరిశ్చంద్ర

ప్రదర్శింపబడును.

నటీనటులు ఆరితేరిన ఆంధ్రులు:—

అద్దంకి, పులిపాటి, కన్నాంబ, భీమారావు, (మన) కాశీచెంచు.

మధురమగు శబ్దము! వినసొంపగు పాటలు!! కన్నాంబ కోకిలగానము!!!

యీ క్రొత్త హాలులో నే చూడుడు !!!!

రేట్లు:— గ్యాలరీ 0-12-0, మరుపుసోఫా 0-6-0, సాదాసోఫా 0-4-0, కుర్చీ 0-3-0, బ్యాక్ బెంచి, 0-2-0.

టి. బాబురావు, మేనేజరు.

యస్. అహమ్మద్ ఖాన్, ప్రొప్రయిటరు.


Printer, Publisher, and Editor- N. Venkatrama Naidu, Zamin Ryot Press, Gandhi Chowk, Nellore.